శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులతో మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి దంపతులు

# అభివృద్ధికి ఆమడ దూరంలో ముస్లిం మైనారిటీలు

## పాలకుల వైఖరికి వ్యతిరేకంగా పోరాటం : ఆవాజ్

**ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్**

ముస్లిం మైనారిటీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని, మైనార్టీల సమస్యల పరిష్కరించడంలో కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌ఎ. సుభాన్ కోరారు. ఆదివారం కార్మికకర్షక భవన్‌లో ఆవాజ్ జిల్లా కమిటీ సమావేశం ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి మొహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఆవాజ్ కమిటీ ముఖ్య సలహాదారు డి.గౌస్ దేశాయ్, రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌ఎ. సుభాన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనారిటీ, ప్రజా వ్యతిరేక విధానాలకు ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మైనారిటీల సంక్షేమం పట్ల ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. ముస్లిం మైనార్టీలు వెనుకబడి ఉన్నారని సచార్ కమిటీ, రంగనాథ్ మిశ్రా కమిటీల నివేదికలే తెలియజేశాయని గుర్తు చేశారు. ముస్లిం మైనారిటీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను రద్దు చేయడం, యువతకు స్వయం ఉపాధికి ఇచ్చే రుణాలు రద్దు చేయడం దారుణమన్నారు. వారి సంక్షేమ పథకాలను ఎత్తి వేయడం, మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించి, ప్రజల మధ్య చీలికలు తెచ్చే మతోన్మాద ఎజెండా లతో వ్యవహరిస్తున్న పాలకుల విధానాలపై రాబోయే, కాలంలో పెద్ద ఎత్తున పోరా టాలకు, మైనార్టీలతో పాటు ప్రజలందరిని సమీకరించాలన్నారు. ఈ సమావేశంలో కర్నూలు న్యూ సిటీ కార్యదర్శి ఎస్ఎండి రఫీ, మక్బూల్, ఓర్వకల్ నుండి ముస్తఫా, కోడుమూరు నాయకులు గఫూర్ మియా, ముస్తఫా, దేవనకొండ నుండి షేక్ మస్తాన్‌వ లి, బడే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌ఎ. సుభాన్

# శ్రీ మఠంలో కర్నాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి

**ప్రజాశక్తి - మంత్రాలయం**

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్రస్వామిని కర్నాటక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి ఆయన సతీమణి అనిత కుమారస్వామితో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీ మఠం మేనేజర్ యస్కే శ్రీనివాసరావు ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతి ఆచార్ అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహా మూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు వారికి మెమోంటో అందజేశారు.

అనంతరం పీఠాధిపతులతో కలిసి శ్రీ మఠం ఆధ్వర్యంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులైన అభయ ఆంజనే య స్వామి సన్నిధానం, శ్రీ అభయ రామ విగ్రహం నిర్మాణం, సంస్కృత విద్యాపీఠం, గో సంరక్షణ శాల నిర్వహణ తదితర అభివృద్ధి కార్యక్రమాలను సందర్శించి హర్షం వ్యక్తం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి : పిడి అమర్నాథ్ రెడ్డి

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని వెంకటరమణ కాలనీలోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో సమావేశం జరిగింది. నగర అధ్యక్షులు శివారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి మాట్లాడారు. కర్నూలు జిల్లాను పర్యావరణంలో నెంబర్‌వన్ గా నిలపడానికి, డ్వామా ద్వారా వివిధ రకాల మొక్కలను పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ఆ మొక్కలను మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో నాటుటకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కేవలం పచ్చదనాన్ని ఇచ్చేటువంటి మొక్కలు మాత్రమే కాకుండా, పండ్లను ఇచ్చే మొక్కలను కూడా కడియం నుండి తెప్పించి ఇస్తామన్నారు. అంతేకాకుండా ఆసుపత్రుల్లో ఉన్నటువంటి పేద రోగులకు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. కర్నూలు జిల్లా కన్వీనర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో మానవత స్వచ్ఛంద సంస్థ కర్నూలు జిల్లా వ్యాప్తంగా శాఖలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని కొత్త ప్రదేశాల్లో సంస్థ యొక్క సేవలు అందించనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో సంస్థ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ యుగంధర్ శెట్టి మహిళా అధ్యక్షురాలు యాని ప్రతాప్, ఆత్మీయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతన్న పిడి అమర్నాథ్ రెడ్డి

# రాముడుకు అత్త వియోగం

**సిపిఎం నాయకుల నివాళి**

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు అత్త బాలనాగమ్మ (70) ఆదివారం మధ్యాహ్నం పరమపదించింది. ఆమె పార్థివ దేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురు శేఖర్లు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఆమెకు ఇద్దరు అన్నలు, చెల్లెల్లు ఉన్నారు.

నివాళ్లు అర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, ఎం.రాజశేఖర్, సి.గురు శేఖర్,

# పదిలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యం

- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
- అన్ని పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయులు
- ప్రజాశక్తితో డిఇఒ వెంకట రంగారెడ్డి

**ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్**

కర్నూలు జిల్లాలో పది పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వెంకట రంగారెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రణాళిక కూడా రూపొందించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఏ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయుడు లేడని చెప్పకుండా అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు ప్రక్రియ ద్వారా నియమించామన్నారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు...

**జిల్లాలో ఈ ఏడాది టెన్త్ పరీక్షలను ఎంత మంది విద్యార్థులు రాస్తున్నారు ?**

**డిఇఒ :** జిల్లాలో ఈ విద్యా సంవత్సరానికి 31,766 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు హాజరుకానున్నారు. అందులో ప్రభుత్వ పాఠశాలల ద్వారా 22,791 మంది విద్యార్థులు, ప్రయివేటు పాఠశాలల ద్వారా 8,975 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు.

**ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?**

**డిఇఒ :** ఇటీవల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో, మండల విద్యాశాఖ అధికారులతో పదో తరగతి పరీక్ష ఫలితాలపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో ఏ ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. పరీక్షా ఫలితాల్లో కూడా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక కార్యచరణ ఇవ్వడం జరిగింది. పాఠశాలల్లో ఎవరైతే వెనుక బడినటువంటి విద్యార్థులు ఉంటారో వారిని గుర్తించి ప్రత్యేకంగా ఏ సబ్జెక్టులలో వెనకంజలో నిలిచి ఉంటారో ఆ సబ్జెక్టులో మరింత తర్ఫీదును సంబంధిత ఉపాధ్యాయుడు ద్వారా ఇప్పిస్తున్నాం. విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించడమే కాకుండా మోడల్ టెస్టులను కూడా నిర్వహిస్తున్నాం. ఈ ఏడాది జిల్లాలో ఉత్తమ ఫలితాలు పొందేలా విద్యాశాఖ అన్ని చర్యలు చేపట్టింది.

**జిల్లాలో ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయుల సర్దుబాటు, తాత్కాలిక పదోన్నతులను ఎలా నిర్వహించారు ?**

**డిఇఒ :** జిల్లాలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతి సబ్జెక్టుకు ఉపాధ్యాయుడు ఉండేలా సర్దుబాటు ప్రక్రియను చేపట్టాము. ఇందులో భాగంగా 70 శాతం పదోన్నతుల ద్వారా 867 మంది ఉపాధ్యాయులకు, 30 శాతం కింద ఉన్న 258 మంది ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించి అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులను భర్తీ చేసాం. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా ఉపాధ్యాయుల సహకారంతో ప్రశాంతంగా నిర్వహించాం. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా విద్యాశాఖ ఉన్నతాధికారులు జారీ చేసిన నిబంధనలు ప్రకారమే సర్దుబాటు మరియు తాత్కాలిక పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేశాం.

**జిల్లాలో జగనన్న గోరుముద్ద పథకం అమలు తీరుపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?**

**డిఇఒ :** జగనన్న గోరుముద్ద పథకం కింద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కాగా అమలు చేసేలా చూస్తున్నాం. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ఈ పథకం కింద ఆహారాన్ని అందిస్తున్నాం. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారం మెనూ కూడా మార్చడం జరిగింది. అందుకు అనుగుణంగానే మధ్యాహ్నం భోజన పథకంపై ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు, తమ శాఖ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ పథకంలో ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరుదిద్దుతున్నాం.

**విజయవంతంగా**

# ముగిసినఎస్ జిఎఫ్ ఫెన్సింగ్ పోటీలు

**ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్**

66వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 అండర్ 17 బాలబాలికల ఫెన్సింగ్ పోటీలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీల బహుమతి ప్రదానోత్సవానికి జిల్లా విద్యాశాఖ ఎడి సామ్యూల్ పాల్ పాల్గొని విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయుల సమిష్టి కృషిని అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల బాలబాలికలకు ప్రతి విద్యార్థి ప్రశంసా పత్రాలతో వారి ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో దోహద పడతాయన్నారు. భవిష్యత్తులో జిల్లాలోమరిన్ని రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ సహాయ సహకారాలు అందిస్తుం దని గుర్తు చేశారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలైన ఫినిషింగ్ క్రీడాకారులకు పథకాలు ఛాంపియన్‌షిప్‌లు , ప్రతిభ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్కూల్ గేమ్స్ పోటీల పరిశీలకులు నిత్య ప్రభాకర్, జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జోసెఫ్ లక్ష్మయ్య జిల్లా పిఇటిల సంఘం కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, నంద్యాల జిల్లా పిఇటిల సంఘం కార్యదర్శి బి రవికుమార్, వివిధ జిల్లాలకు చెందిన శిక్షకులు మేనేజర్లు జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ ఎడి సామ్యూల్ పాల్

**రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ ఛాంపియన్లువీరే**

66వరాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ పోటీలలో కర్నూలు అత్యధిక పథకాలు సాధించి ఛాంపియన్షిప్ సాధించగా పశ్చిమగోదావరి జిల్లా ద్వితీయ స్థానం, నెల్లూరు జిల్లా తృతీయ స్థానంలో నిలిచి ఛాంపియన్‌షిఫ్‌లను కైవసం చేసుకున్నాయని జిల్లాస్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జోసఫ్ లక్ష్మయ్య తెలిపారు.

బహుమతులు అందజేస్తున్న ఎడి సామ్యూల్ పాల్

షేక్ గౌస్ సాహెబ్ భౌతికకాయం వద్ద ఎమ్మెల్యే ఎంఏ.హాఫీజ్‌ఖాన్, ఎమ్మెల్సీ ఇక్బాల్

# ఎమ్మెల్సీ ఇక్బాల్‌కు పితృవియోగం

**ప్రజాశక్తి-కర్నూలుక్రైం**

మాజీ పోలీసు అధికారి, ప్రస్తుత ఎమ్మెల్సీ సేక్ మహ్మద్ ఇక్బాల్ తండ్రి షేక్ గౌస్ సాహెబ్ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. కర్నూలు నగరంలోని మహాలక్ష్మి నగర్‌లో ఉంటున్న ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్నారు. పరిస్థితి విషమించి మృతిచెందారు. గతంలో కర్నూలులో డిఐజిగా పని చేసిన షేక్ మహ్మద్ ఇక్బాల్ ప్రస్తుతం అనంతపురం జిల్లా హిందూపురం ఎమ్మెల్సీగా ఉన్నారు. విషయం తెలుసుకొని కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ షేక్‌గౌస్‌సాహెబ్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు.

# నేడు స్పందన కార్యక్రమం

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :** కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో సోమవారం స్పందన ప్రజా వినితుల స్వీకరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాధితుల నుండి అర్జీలను స్వీకరించి అనంతరం అక్కడే అధికారులతో సమావేశం కూడా నిర్వహించనున్నారు.

# 31న ఎమ్మెల్యే జొన్నగిరికి రాక

**ప్రజాశక్తి-తుగ్గలి:** మండలం పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఈనెల 31 నుండి ఫిబ్రవరి 2 వరకు జరుగుతున్న గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి రానున్నారని వైసిపి మండల కమిటీ అధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ ఆదివారం విలేకరులకు తెలిపారు. అందులో భాగంగానే మూడు రోజులు పాటు జొన్నగిరి గ్రామంలోని గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

# కర్నూలు నగరంలో నీటి సరఫరాకు అంతరాయం

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

కర్నూలు నగరంలో ఫిబ్రవరి 1, 2 తేదీలలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ ఎ. భార్గవ్ తేజ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మునగాలపాడులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి అశోక్ నగర్ ఫిల్టర్ బెడ్ లకు నీటి సరఫరా చేయు 1200 ఎంఎం డయా పైప్ లైన్ లీక్ అయి మరమ్మతు చేస్తున్నందున కర్నూలు నగరానికి ఫిబ్రవరి 1, 2 తేదీలలో అనగా బుధ, గురువారాలు అంతరాయం ఏర్పడును కావున నగర్ సహకరించవలసిందిగా కోరారు.

# ఉపాధ్యాయులను కించపరిస్తే ఊరుకోం

**- ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి**

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

చిన్నపాటి తప్పులకే విద్యార్థులు, మీడియా ముందు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి, కొందరు అధికారులు ఉపాధ్యాయులను కించపరిస్తే ఊరుకోమని, అలాంటి వ్యాఖ్యలను మానుకోవాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హితవు పలికారు. ఆదివారం కర్నూలులోని సలాం ఖాన్ ఎస్‌టియు భవన్లో జరిగిన రిటైర్డ్ టీచర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తప్పు చేసిన వారిని నిబంధనల ప్రకారం వివరణ కోరి చర్యలు తీసుకునే వెసులుబాటు ఉన్నప్పటికీ చిన్నచిన్న కారణాలతో టీచర్లను సస్పెండ్ చేయడం సరి కాదన్నారు. పాఠశాలలు ప్రారంభం నుండి టీచర్లు , బోధనేతర సిబ్బంది కొరత, నాడు నేడు, శిక్షణ తరగతులు, బోధనేతర పనులతో హెడ్ మాస్టర్లు, టీచర్లు సతమతమవుతున్నారన్నారు. వాటి గురించి పట్టించుకునే నాథుడే లేరన్నారు. సమస్యలను విని పరిష్కరించే చర్యలు తీసుకోవాలే కానీ ఉపాధ్యాయులపై అక్కసు వెళ్ళగక్కడం కొందరికి పరిపాటిగా మారిందన్నారు. వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేసి పాఠశాలల బలోపేతానికి ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో ఎస్‌టియు మాజీ నాయకులు షఫీ సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 3న చలో విజయవాడ

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ :** కర్నూలు జిల్లా వక్ఫ్‌బోర్డులో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ముతవల్లిలు , కమిటి సభ్యులతో ఫిబ్రవరి 3న చలో విజయవాడ కార్యక్రమానికి తరలిరావాలని వక్ఫ్ ప్రొటెక్షన్ ఎపి కన్వీనర్ ఎస్.మహమ్మద్ పీర్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మసీదు , దర్గా ముతవల్లీలు , మేనేజింగ్ కమిటి వారు ఎవ్వరికి దాసులు కారు వారు ఆ అల్లాహ్, వలిఅల్లః ఇంటి , వాటి ఆస్తుల కాపరి దారులని అన్నారు. వారికి తోడుగు ఉండటానికే భారత దేశంలో వక్ఫ్ బోర్డును నియమించారని తెలిపారు. వారు ఇచ్చే వక్ఫ్ ఫండ్స్ పై ఆధార పడ్డ వక్ఫ్ బోర్డు వారికి సహకరించి వక్ఫ్ సంస్థలను , వాటి ఆస్తులను కాపాడాలని, అలాంటిది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కొంత మంది వక్ఫ్ అధికారులు , వక్ఫ్ మెంబర్స్, ముతవల్లీలు , మేనేజింగ్ కమిటి వారిని వారి దాసులుగా భావిస్తున్నారన్నారు. వారి మనో భావాలను దెబ్బ తీస్తున్నారన్నారు. కర్నూలు జిల్లా వక్ఫ్ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని, వారి దగ్గరకు వెళ్ళగా చేస్తాం చూస్తాం అని కాలం గడుపుతున్నారన్నారు. వక్ఫ్ దీర్ఘకాలిక సమస్యలు మాత్రం పరిష్కరించడంలో ఎపివక్ఫ్ బోర్డు లోని కొంత మంది సభ్యులు, కొంత మంది వక్ఫ్ ఉన్నతాధికారులు విఫలమయ్యారన్నారు. దీంతో ముతవల్లీలు, మేనేజింగ్ కమిటి వారు గత ప్రభుత్వంలోని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీరుస్తారన్న ఆశల పై నీళ్ళు పడ్డాయని తెలిపారు. జగన్ ప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేయడంలో ముస్లిం మైనారిటీల కృషి ఎంతో ఉందని, అందుకే వారి బాగోలుకు సిఎం స్వయానా నలుగురు ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను ఇచ్చి ముస్లిం మైనారిటీల బాగోలు చూసుకోవాలని వారికి పగ్గాలు అప్పగించిందన్నారు. రాయలసీమ ప్రాంత ముతవల్లీలు , మ్యానజింగ్ కమిటి సభ్యులు ఫిబ్రవరి 3న శుక్రవారం విజయవాడ వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యాలయానికి చేరుకోవాలని, వక్ఫ్ ప్రొటెక్షన్ ఫోరం ఆంధ్ర ప్రదేశ్ కన్వీనర్ సయ్యద్ మహమూద్ పీర్ పిలుపునిచ్చారు.

# వైసిపి పాలనలో అభివృద్ధి పనులు : ఎంఏ.హాఫీజ్‌ఖాన్

**ప్రజాశక్తి-కర్నూలు క్రైం**

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ , అభివృద్ధి పనులు చేస్తోందని ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ అన్నారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం నగరంలోని 7వ వార్డ్ 18 సచివాలయ హాజీ పీరా స్కూల్, సాహెబ్ స్ట్రీట్ పరిధిలో నిర్వహించారు. ఇంటింటికి ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ వెళ్లి ప్రజలను పలకరించారు. మూడున్నరేళ్ల వైసిపి పాలనలో ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు స్థానిక వార్డు కార్పొరేటర్ జుబైర్ అహ్మద్, వైసిపి నాయకులు నవీద్ పర్వీజ్ , ష్యాట్కుబ్ , అన్వార్, నజీర్ , మాలిక్, పర్వీజ్, ఖలీల్ ,లతీఫ్ , వైసిపి ముఖ్య నాయకులు , జగదీశ్ , మెప్మా ఆర్‌పిలు, సచివాలయం సిబ్బంది విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

ఆర్థిక సాయం అందజేస్తున్న సహోద్యోగులు

# స్పందించిన పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు

**ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్**

రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూలు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న పశుసంవర్ధక శాఖ సహాయకుడు వెంకటరమణకు కర్నూలు, నంద్యాల జిల్లాలోని పారా వెట్స్ , పశుసంవర్ధక శాఖ సహాయకులు కలిసి చికిత్స కోసం రూ.30 వేల సేకరించి అందజేశారు. జూపాడు బంగ్లా మండలంలో రైతు భరోసా కేంద్రం తాటిపాడు, పశు సంవర్ధక శాఖ సహాయకు డిగా పని చేసే కె. వెంకటరమణకు ఈ నెల 27న నందికొట్కూరు వద్ద విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. యాక్సిడెంట్‌లో కాలు విరిగి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందు తున్నారు. ఈ సందర్భంగా నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీయన్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అసోసియేషన్ పిలుపునకు స్పందించి సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎహెచ్‌ఎ నంద్యాల జిల్లా అధ్యక్షులు అన్వర్ బాష ,వైస్ ప్రెసిడెంట్ వై.జనార్ధన్ రెడ్డి, కె.బాబురావు, పి.శ్రీరాములు, పి.సుధాకర్ పాల్గొన్నారు.

# దళితుడి స్థలం కబ్జా

**ఉల్చాల మాజీ ఎంపిటిసి పై పోలీసులకు ఫిర్యాదు**

**ప్రజాశక్తి-కర్నూలు క్రైం** : కర్నూలు జిల్లా ఐటిడిపి జిల్లా అధ్యక్షుడు గట్టు తిలక్ పూర్వీకుల ఆస్తులన్నీ ఉల్చాల పరిసరాల్లో ఉన్నాయని, వారి పెద్దల ఆస్తులకు చట్ట పరంగా గట్టు తిలక్ వారసుడు కాగా కొన్ని నెలల ముందు ఉల్చాల వాసి మాజీ ఎంపిటిసి ధర్మవరం వాసు తిలక్‌కు తెలియకుండా కబ్జా చేశారని రెండో పట్టణ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. కబ్జాచేసి చేసి 93 సెంట్ల స్థలాన్ని దొంగ అగ్రిమెంట్ పుట్టించి చాల మందికి అమ్మేసి రూ.75లక్షలను అడ్వాన్స్ గా తీసుకున్నాడని తిలక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆస్తులకు అన్నిటికి చట్ట పరంగా వారసుడని తానేనని అని వాటికి సంబందించిన డాక్యూమెంట్లను ఎమ్మార్వోకు అందించి రిజిస్టర్ అవ్వకుండా రెడ్ మార్క్‌లో పెట్టించి అడ్డుకున్నా దాన్ని ధర్మవరం వాసు గోప్యంగా దొంగ కాగితాలతో కబ్జా చేశారన్నారు. దాని పై మాట్లాడటానికి వెళ్తే కులం పేరుతో దూషిస్తూ కించ పరిచే విధంగా చాలా దారుణంగా మాట్లాడి భయపెట్టారన్నాని గట్టు తిలక్ కర్నూలు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ధర్మవరం వాసుపై ఫిర్యాదు చేశారు. ధర్మవరం వాసు పై ఎస్సి , ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని లేనిచో దళిత సంఘాల సహకారంతో తనకు న్యాయం జరిగే వరకు పోరాడతానని పేర్కొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బివి

## భారాల ప్రభుత్వానికి గుడ్ బై చెప్పండి

**- మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి**

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

భారాలు మోపుతున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలు గుడ్‌బై చెప్పాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంకటగిరి గ్రామంలో ఆదివారం నాడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బివి మొదటగా గ్రామంలోని టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి జెండావిష్కరణ చేసి, ఎన్టీ రామారావు, మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాల నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి అధికార వైసిపి హయాంలో గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బివి జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో నిత్యావసర ధరలు భారీగా పెరిగాయన్నారు. సమస్యలు 9261292612 నెంబర్‌కు వారి మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

## ఆదోనిలో దర్గా పీఠాధిపతుల సమ్మేళనం

**ప్రజాశక్తి - ఆదోని**

పట్టణంలోని తాహెర్ షా ఖాద్రీ దర్గాలో దర్గా పీఠాధిపతి సయ్యద్ మహమూద్ ఖాద్రీ అధ్యక్షతన ఆదివారం దర్గా పీఠాధిపతుల సమ్మేళన జరిగింది. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లోని వివిధ దర్గాలకు చెందిన పీఠాధిపతులు, గురువులు హాజరయ్యారు. కర్నూలు లతీఫ్ లావుబాలి దర్గా పీఠాధిపతి సయ్యద్ హాషిం ఆరిఫ్ పాషా ఖాద్రీకు 'తాజ్ ఉల్ మాషాయిక్ (గురువులకు కిరీటం లాంటి గురువు)' అనే బిరుదుతో సత్కరించారు. దర్గాల అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు సయ్యద్ మహ్మమద్ ఖాద్రీ తెలిపారు. సయ్యద్ హుసేని పీర్ ఖాద్రీ, కర్ణాటక ప్రభుత్వ రిటైర్డ్ అడిషనల్ సెక్రటరీ సయ్యద్ ఎజాజ్ అహ్మద్ ఖాద్రీ, ఏకెఎస్‌తోపాటు పలువురు ప్రముఖులు, మత గురువులు, పీఠాధిపతులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సిపిఎం నాయకుడుకి పరామర్శ

**ప్రజాశక్తి - ఆదోని**

పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

అనారోగ్యంతో బాదపడుతున్న ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, సిపిఎం సభ్యులు పిఎస్ సూరిబాబును సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, ఆ పార్టీ నాయకులు నాగేంద్ర, కృష్ణమూర్తి, తదితరులు పరామర్శించారు. ఆదివారం కల్లుబావి వీధిలోని ఆయన ఇంట్లో ఆరోగ్య పరిస్థితిపై వారు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడారు. ఆ సంఘటితరంగా కార్మికుల సంక్షేమ కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని కార్మిక సంఘాలు ఉద్యమాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ కోసం ప్రభుత్వం ఆర్థిక ప్రయోజన కార్యక్రమాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు.

## కొత్త నాయకత్వం వస్తే అభివృద్ధి : జెఎస్‌పి

**ప్రజాశక్తి-ఆదోనిరూరల్**

పార్టీల చేరిన వారితో జనసేన నాయకులు మల్లప్ప

ఆదోనిలో కొత్త నాయకత్వం వస్తేనే అభివృద్ధి సాధ్యమని జనసేన పార్టీ ఇన్చార్జీ నాయకర్ మల్లప్ప అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆదోనిలో అభివృద్ధి మూలన పడిందని అన్నారు. రాయనగర్‌కు చెందిన వైఎస్ఆర్ పార్టీ, టిడిపికి చెందిన 40 కుటుంబాలు, యువ కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విధి విధానాలు నచ్చి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఆదోని నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు.

తైక్వాండో క్రీడాకరులతో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సిఇఒ పివి. రమణ, ప్రజాశక్తి మేనేజర్ నరసింహా, తైక్వాండో కోచ్ జి.షబ్బీర్‌హుస్సేన్, తదితరులు

## ఆత్మరక్షణకు, క్రమశిక్షణకు క్రీడలు తోడ్పాటు

**జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సిఇఒ పివి.రమణ**

**ప్రజాశక్తి - కర్నూలు స్పోర్ట్స్**

తైక్వాండో, మార్షల్ ఆర్ట్స్ లాంటి క్రీడలు ఆత్మరక్షణకు , క్రమశిక్షణకు తోడ్పాటునందిస్తాయని క్రీడా జిల్లా ప్రాధికార సంస్థ సిఇఒ పివి.రమణ అన్నారు. తైక్వాండో కోచ్ జి.షబ్బీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 29 మంది క్రీడాకారులకు ఆదివారం కర్నూలు సిపిఐ కార్యాలయ ఆవరణలో కలర్ బెల్టులు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరయిన పివి.రమణ మాట్లాడుతూ జీవితంలో ప్రతిమనిషి చిన్ననాటినుంచే క్రీడలను అభ్యసిస్తే భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఉరుకులు పరుగులు జీవితంతో మెరిట్ పేరుతో విద్యార్థులను ఎక్కువగా చదువుపైనే కేంద్రీకరిస్తున్నారని, చదువుతోపాటు క్రీడలు తప్పసని సరి చేయాలని విద్యాసంస్థలు, తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. తైక్వాండో క్రీడకు కావల్సిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాశక్తి కర్నూలు మేనేజర్ టి.నరసింహా మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి తోడ్పడుతామని చెప్పారు. శారీరకంగా, మానసికంగా ఉత్తమ పౌరులుగా ఎదగడానికి సహకరిస్తాయని అన్నారు. షబ్బీర్ మాస్టర్ శిక్షణలో ప్రతిసంవత్సరం జిల్లా, రాష్ట్ర స్థాయిలో తైక్వాండోలో ప్రతిభను చూపుతున్నారని అన్నారు. విద్యతోపాటు క్రీడల సర్టిఫికెట్లు ఉన్నవారికి భవిష్యత్తులో ఉద్యోగానికి, ఉపాధికి తోడ్పాటునందిస్తాయన్నారు. మారుతున్న పరిస్థితులతో దేశరక్షణకు క్రమశిక్షణతో కూడిన సమాజ ఏర్పాటుకు క్రీడలు ఎంతో ముఖ్యమని చెప్పారు. ఎల్లో బెల్టులు 12 మంది, గ్రీన్ ఒకరు, గ్రీన్ వన్ బెల్టులు ముగ్గురికి, బ్లూ బెల్టులు ఏడుగురికి , బ్లూ వన్ ఒకరికి , రెడ్‌బెల్టు ఇద్దరికి, రెడ్‌వన్ బెల్టులు ముగ్గురికి ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో తైక్వాండో కోచ్ జి.షబ్బీర్ హుస్సేన్, తైక్వాండో సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ ఖాజహుస్సేన్, సీనియర్ ప్లేర్లు రోహిత్ ,సల్మాన్‌బాష , తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిరప రైతుకు కష్టాలు

- భారీగా తగ్గిన దిగుబడులు
- తెగుళ్లను తట్టుకోలేక దున్నివేత
- కూలీలకు డబ్బులు రాక అప్పుల ఊబిలోకి
- పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

మిర్చి పంట

**ప్రజాశక్తి - ఆదోని రూరల్**

మిరప పంట రైతులు నష్టాల్లో మునిగి పోయారు. ఖరీఫ్ సీజన్‌లో ఎంతో ఆశతో కౌలు రైతులు, రైతులు మిరప పంట సాగు చేశారు. ఆదోని మండలంలో ఈ యేడాది దాదాపు 12 వేల ఎకరాల్లో మిరప పంట సాగు చేశారు. అధిక వర్షాలు, తామర పురుగు వల్ల దెబ్బతిని పూర్తిగా మిరప పంట చెడిపోయింది. ఎకరాకు 20 క్వింటాలు దిగుబడి రావాల్సి ఉండగా కనీసం 2 క్వింటాల్ కూడా దిగుబడి రావడం లేదు. ఎకరాకు రూ.లక్షకు పైగా పెట్టుబడి పెట్టిన కూలీల ఖర్చులు కూడా చేతికి రావడం లేదు. 140 రోజులు పెంచిన పంటను కళ్లెదుటే ఎండిపోవడంతో ట్రాక్టర్ ట్రిల్లర్‌తో దున్నివేస్తున్నారు. ఎంతో ఆశతో సాగు చేస్తే మిరప పంట నష్టాలు తెచ్చిపెట్టిందని అంటున్నారు.

**రూ.5 కోట్లు నష్టపోయిన కౌలు రైతులు**

అంచనా మేరకు.. మండలంలో ఎకరాకు రూ.40 వేలు కౌలు, రూ.60 వేలు పెట్టుబడి ప్రకారం ఎకరాకు రూ.లక్ష చొప్పున 500 ఎకరాలకు రూ.5 కోట్లు కౌలు రైతులు నష్టపోయారు. పంటను 140 రోజులు పెంచి నష్టపోవడం ఇదే తొలిసారి అని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని మందులు పిచికారీ చేసినా మిరప పంటను కాపాడుకోలేక పోయామని వాపోయారు.

**ఆత్మహత్యల దిశగా రైతులు**

మిర్చి పంటలు చేతికి అందకపోవడంతో రైతులు నష్టాల ఊబిలో కూరు కుపోయారు. ఆదిలో నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులకు ఆ తర్వాత పంట దిగుబడి కూడా పూర్తిగా తగ్గిపోయింది. ఇదే సమయంలో ధరలు పడిపోవడంతో రైతులు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. మరోవైపు బ్యాంకులు సైతం రుణాలు కట్టాలంటూ రైతులపై ఒత్తిడి పెంచు తున్నాయి. పరిస్థితి ఇలాగే ఉంటే ఈ ఆత్మహత్యలు మరింతగా పెరిగే అవకాశం ఉందని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం మిరప రైతులను ఆదుకునే ప్రయత్నం చేయకుండా సమస్యను కేంద్ర ప్రభుత్వంపైకి నెట్టే ప్రయత్నం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రభుత్వం ఆదుకోవాలి : ఉపేంద్ర, రైతు**

రెండెకరాల్లో మిరప పంట సాగు చేశాను. 140 రోజులు కంటికి రెప్పలా కాపాడుకున్నా నష్టపోయాను. వైరస్ తెగుళ్లతో మిరప చెట్లు నిలువునా ఎండిపోయాయి. ఎకరాకు కౌలు కలుపుకొని రూ.లక్ష పెట్టుబడి పెట్టా. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

**బీమా పరిహారం చెల్లించాలి**

**- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు**

రైతులకు ఎరువులు, పురుగు మందులు, తెగుళ్ల మందుల ధరలు భారీగా ఉండడంతో రైతులకు పెట్టిబడి ఖర్చు తగ్గింది. ఎన్ని మందులు కొట్టిన పంటలు నష్టరావడంతో రైతలు తీవ్రంగా నష్టపోయారు. తక్షణమే ప్రభుత్వం రైతులకు బీమా పరిహారం మిరప పంటకు ఎకరాకు లక్ష రూపాయలు అందించి ఆదుకోవాలి.

# మఠం బ్రదర్స్‌పై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

**ప్రజాశక్తి - కోసిగి రూరల్**

మఠం బ్రదర్‌పై వచ్చిన ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదని కోసిగి మండలం దుద్ది గ్రామనికి చెందిన బాధిత రైతులు రాము, లక్ష్మిలు సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం దుద్ది గ్రామానికి చెందిన జోక్కుల రమేష్ కోసిగికి చెందిన వైసీపీ నాయకులు స్వామి బ్రదర్స్ అయిన మఠం మహంతేష్ స్వామి, జగదీష్ స్వామిలపై చేసిన ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదన్నారు. తాము ముంబైలో జీవనం చేస్తూ ఉంటామని, మాకు కోసిగి మండలం దుద్ది గ్రామంలో ఉన్న 153 సర్వే నెంబర్‌లో గల 2.15 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన జోక్కుల రమేష్ తదితరులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని,అనుభవిస్తూ, మమ్ములనే చంపేస్తామని బెదిరిస్తున్నారని వారు తెలిపారు. ఇందుకు సంబంధించి కోర్టులో కేసు కూడా నడుస్తుందన్నారు. అలాగే ఈ విషయమై ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని ఆశ్రయించగా స్థానిక నాయకుల అయిన మఠం స్వామి బ్రదర్స్ వద్దకు పంపారన్నారు. స్వామి బ్రదర్స్ ఎవరిని బెదిరించలేదని, జోక్కుల రమేష్ ఏ తాగి వచ్చి రెచ్చి పోయి మహంతేష్ స్వామి నానా దుర్భాషలాడని ,ఎందుకు తిట్టడాని గ్రామానికి అడగడానికి అనుచరులతో కలిసి వెళ్ళితే చంపేందుకు వచ్చారని బుకాయిస్తున్నట్లు జోక్కుల రమేష్ డ్రామా ఆడుతున్నారని తెలిపారు. ఎంపిపి ఈరన్న వైసీపీ నాయకులు బెట్టన్నగౌడ్, దుద్ది నాగేష్ ,జగదీష్ స్వామి లు జోక్కుల రమేష్ ఆరోపణలను ఖండించారు. శాంతి యుతంగా న్యాయ పోరాటం చేస్తామని బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు.

మాట్లాడుతున్న బాధిత రైతులువైసీపీ నాయకులు

# ఆశలన్నీ పప్పు సెనగ పైనే...

- గత ఏడాది అధిక వర్షంతో నష్టపోయిన రైతులు
- ఊరిస్తున్న పప్పు సెనగ పంట
- గిట్టుబాటు ధర కరువు

జిన్ను పట్టించిన పప్పు సెనగ

**ప్రజాశక్తి - చిప్పగిరి**

గత ఏడాది చిప్పగిరి మండలంలో అధిక వర్షాలు వచ్చి వేసుకున్న ప్రతి పంట కుళ్ళిపోయిన పరిస్థితి ఏర్పడగా.. ఈ సంవత్సరం వేసుకున్న పత్తిపంట నష్టం భారీగా నష్టం మిగిల్చింది. అయితే పప్పు సెనగ పంట మాత్రం అంతో ఇంతో చేతుకొచ్చే అవకాశం ఉంది. ఇప్పుడు రైతుల ఆశలన్నీ పప్పు సెనగ పంటపైనే.

మండలంలో అధిక శాతం నల్లరేగడ భూములు ఉన్నాయి. వీటిలో అధిక భాగం పప్పుసెనగ పంటపైనే రైతులు ఆధారపడుతున్నారు. సాగునీటి ఉన్న కొన్ని గ్రామాల్లో మాత్రం మిరప, వరి, పత్తి, పొద్దు తిరుగుడు పంటలను పండిస్తున్నారు. అధిక శాతం వర్షంపై ఆధారపడిన, మెట్ట భూములలో పప్పు సెనగ పంటకు రైతులు అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారు. మండలంలో దౌల్తాపురం, చిప్పగిరి, ఏరూరు, కుందన కుర్తి, బెల్డోన, నేమకల్లు, నగరడోనా గ్రామాలలో 70 శాతం పప్పు సెనగ పంటను సాగు చేస్తున్నారు. గత ఏడాది పంటలు వేసుకుని నష్టపోయామని, ఈ ఏడాది శనగ పంట ఒక ఎకరాకు నాలుగు క్వింటాల నుంచి పది క్వింటాళ్ల వరకు పంట దిగుబడి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. మంచి దిగుబడి వస్తున్న వ్యాపారస్తులు మాత్రం రూ. 4 వేలు, రూ, 4200 అడుగుతున్నారని రైతులు తెలిపారు. ఒక ఎకరాకు పెట్టుబడి రూ. 25000 పైగా వస్తుందని ఈ ధరలకు అమ్ముకుంటే రైతులకు ఏమాత్రం గిట్టుబాటు ధరలు దక్కడం లేదని రైతులు మనోవేదన చెందుతున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించి పప్పు సెనగ ధాన్యాన్ని స్వీకరించాలని పలువురు గ్రామాల రైతులు కోరుతున్నారు.

**గిట్టుబాటు ధర కల్పించాలి**

**- రైతు సంఘం నాయకులు, అంజి.**

రైతులు పండించుకుంటున్న ప్రతి పంటకు కూడా గిట్టుబాటు ధరలను ప్రభుత్వం కల్పించినప్పుడే రైతులకు కూడా వ్యవసాయంపై మక్కువ ఏర్పడుతుంది. గతేడాది అధిక వర్షాలతో పెట్టుబడులు పెట్టి చిల్లి గవ్వ చేతికి అందలేదు. ఈ ఏడాది పప్పు సెనగ పంట మంచి దిగుబడి వస్తున్న ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి, ధాన్యం స్వీకరించాలి.

# దళితులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

**ప్రజాశక్తి - ఆదోని**

దాడులకు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా దళితులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని డిహెచ్‌పిఎస్ నియోజకవర్గ కార్యదర్శి టీ వీరేష్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఏఐవైఎఫ్ కార్యాలయంలో జిల్లా సమితి సభ్యులు ఏ విజయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారాల సమయంలో తప్ప రాజకీయ నాయకులకు దళితులు గుర్తుకు రారని విమర్శించారు. అనంతరం డిహెచ్‌పిఎస్ నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా టీ వీరేష్, ఉపాధ్యక్షులుగా బి ప్రసాద్, కార్యదర్శిగా ఎస్ కుమార్ స్వామి, సహాయ కార్యదర్శిగా ఆర్ భాస్కర్, కోశాధికారిగా ఎస్ నాగరాజుతోపాటు మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు సుదర్శన్, కుమార్ స్వామి, వైటీ భీమేష్, ఏ రాజేష్ కుమార్, ఎ రాజు, నాగరాజు, మణికంఠ, గోపాల్, పెద్దపులి, పులి రాజు, బి ప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడిన వీరేష్

## పెద్దటేకూరులో గడ్డివాము దగ్ధం

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

కల్లూరు మండలం పెద్దటేకూరు గ్రామంలో ప్రమాదవశాత్తు ఒక గడ్డివాము ఆదివారం దగ్ధం అయింది. సమాచారం తెలుసుకున్న కర్నూలు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వెంటనే పెద్దటేకూరుకు వెళ్లి మంటలను ఆర్పి వేశారు. బాధిత రైతు కె.నారాయణ మాట్లాడుతూ పశువుల కోసం ఏడాదికి సరిపడే పశు గ్రాసాన్ని తీసుకొచ్చి పెట్టుకున్నానని తెలిపారు. గడ్డివాము అగ్ని ప్రమాదంలో కాలిపోవడంతో సుమారు రూ.30000 నష్టం వాటిల్లిందని వాపోయాడు. ప్రభుత్వం ఆదుకుని పశుగ్రాసాన్ని అందించాలని కోరారు.

గడ్డి వాము మంటలను ఆర్పి వేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**- 35వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం**

**- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**

**ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్**

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 35వ వార్డు 91వ సచివాలయం ఫరూక్ నగర్‌లో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలనీలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డ్ కార్పొరేటర్ సాపురి మాధురి, సాపురు వీరయ్య, కార్పొరేటర్ స్టాండింగ్ కమిటి మెంబర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు నాగ లక్ష్మీరెడ్డి, నారాయణ రెడ్డి, నాయకులు వైజా బాలచంద్రా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి, వైసిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సి సెల్ శివ సందేపోగు, మంచాల సుధాకర్ రెడ్డి, బాబన్న, గోపీనాథ్,శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, ఇస్మాయిల్, శేక్షవలి, మల్లికార్జున, బసవరాజు, కేశవ్, శివారెడ్డి, వలి, జానకమ్మ, వీరేశ్, ఆనంద్, ఆంజనేయులు, ఎఇ నాగరాజు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్ వెంకట రాముడు, సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

కమిషనర్ కు సమస్యలు విన్నవిస్తున్న రాముడు

## వెంకన్నపేటలోని సమస్యలు పరిష్కరిస్తాం

**- మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి**

**ప్రజాశక్తి - ఆదోని**

పట్టణంలోనే 25వ వార్డు వెంకన్నపేటలో అక్కడక్కడ కల్వర్టు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో పునర్నిర్మాణం చేయిస్తామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆదివారం వార్డు ఇన్చార్జి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రాముడుతో కలిసి పర్యటించారు. అక్కడక్కడ కలవరిటలు వద్ద చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్నాయని కమిషనర్ దృష్టికి తెచ్చారు. హైట్ పెంచాలని కోరారు. ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి శాశ్వత నివారణ చర్యలు చేపడతామని కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు.

శివదీక్ష స్వీకరిస్తున్న శివ స్వాములు

## శివ దీక్ష స్వీరణ

**ప్రజాశక్తి - ఆదోని రూరల్**

మండలం పరిధిలో పెద్ద హరివణం గ్రామంలో స్థానిక శివ సాయి గణేష్ దేవాలయంలో 30 మంది శివ స్వాముల శివ దీక్షలు స్వీకరించారు. కార్యక్రమంలో గురు స్వాములు సురేష్ శాస్త్రి స్వామి, శివ స్వాములు పాల్గొన్నారు.

## 1 నుండి కౌలుట్ల చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

**ప్రజాశక్తి - దేవనకొం:** మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో కొలువైన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ హనుమంత రెడ్డి విలేకరులకు ఆదివారం తెలిపారు. వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల నిర్వహణకు భక్తాదులకు అన్ని రకాల వసతులు, సదుపాయాల కల్పనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 1న పర్వతారోహణంతో ప్రారంభమై, 6న వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు తెలిపారు.

కౌలుట్ల స్వామి మూలవిరాట్

## దేవాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు

**ప్రజాశక్తి - దేవనకొండ**

మండలంలో వివిధ దేవాలయాల నిర్మాణాలకు టిటిడి నిధులు మంజూరు చేసినదని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాకర్ల శాంతి కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో దేవనకొండ మాల వీధిలో నిర్మాణంలో ఉన్న లక్ష్మి వేంకటేశ్వర దేవాలయం, నేలతలమరి ఆంజనేయ స్వామి ఆలయం, సింగాపురం ఆలయాలకు రూ.10 లక్షలు చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా కప్పట్రాళ్ల కౌలిట్ల చెన్నకేశవ స్వామి దేవాలయ నిర్మాణానికి సిజిఎఫ్ నిధులు కింద రూ 1 కోటి మంజూరు చేశారన్నారు. గద్దెరాళ్ళ మారెమ్మ దేవాలయం నిర్మాణానికి రూ 24 లక్షలు డిపాజిట్ చేస్తే రూ. 1 కోటి 17 లక్షలు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: ADONI**
**Insolvency Petition. No. 33/2017**

Between:
Kumbar Nagappa. ...Petitioner
-Vs-
C. Huligappa & 24 others. ...Respondents

**NOTICE TO RESPONDENT No. 12**

To
Hari Prasad Reddy s/o Raghavendra Reddy
R/o HIV 60, N.G.O's Colony, Opp. Kiddy's School. Adoni, Kurnool. Dist

Whereas the above named petitioner filed an insolvency petition against the respondents to declare him as insolvent. Therefore, you are hereby directed to appear before this Hon'ble court 02-02-2023 either by your-self or through your Advocate at 10-30 a.m. failing which the matter will be decided in your absence.

**// BY ORDER OF THE COURT//**
**Sri DIV VIJAYA RAJU.,**
B.A., LL.M.
ADVOCATE FOR PETITONER
ALUR-518395, KURNOOL. DIST.
CELL No. 9440377679.

రాడ్లు తగులుకుని నిలిచిన బస్సు

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

- శ్రీశైలం డ్యాం వద్ద అదుపు తప్పిన బస్సు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం డ్యాం వద్ద ఆదివారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ బస్సుకు తృటిలో పెనుప్రమాదం తప్పింది. వివరాలు.. శ్రీశైలం నుంచి 30 మందికి పైగా ప్రయాణికులతో మహబూబ్ నగర్‌కు బయల్దేరిన ఆర్టీసీ బస్సు డ్యాం సమీపంలోని టర్నింగ్ వద్దకు రాగానే అదుపు తప్పి గోడను బలంగా ఢీకొంది. గోడకు ముందు ఉన్న ఇనుప రాడ్లను తగులుకొని బస్సు నిలిచిపోయింది. జరిగిన ఘటనపై అందరూ ఒక్కసారిగా భీతిల్లిపోయారు. ఇనుప రాడ్లు లేకపోయింటే బస్సు లోయలో పడి భారీగా ప్రాణనష్టం సంభవించేది. బస్సు అక్కడే నిలిచిపోవడంతో ప్రయాణికులందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# మార్కెట్ యార్డ్ అభివృద్ధికి చర్యలు

- రైతుల సహకారంతో మరింత ముందుకు
- నంద్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేరెడ్డి మహేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తనకు రైతుల సాధక బాధలు తెలుసునని, తాను రైతు కుటుంబం నుండి వచ్చానని, రైతుల సూచనలు సలహాలు తీసుకొని వారికి అవసరమైన అభివృద్ధిని వ్యవసాయ మార్కెట్ కమిటీలో చూపిస్తామని నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేరెడ్డి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు...

**వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి ఏయే చర్యలు తీసుకోనున్నారు?**

**ఛైర్మన్ :** నంద్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. మార్కెట్ యార్డులో నిత్యం ఏదో ఒకటి రైతులు పండించిన ఉత్పత్తుల అమ్మకాలు కొనుగోలు జరిగేలా చూస్తాం.

**మిర్చి యార్డును ఎప్పటి నుండి అమలులోకి తేబోతున్నారు?**

**ఛైర్మన్ :** మిర్చి యార్డుకు ప్రభుత్వం నుండి అనుమతులు లభించాయి. వాటి ప్రక్రియ జరుగుతోంది. ఎమ్మెల్యే, ఎంపీల సహకారంతో మిర్చి యార్డ్‌కు అనుమతులు వచ్చాయి. త్వరలోనే యార్డును ప్రారంభించేందుకు కృషి చేస్తాం.

**రైతుల సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు?**

**ఛైర్మన్ :** రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. రైతుల సహకారం తీసుకొని యార్డు అభివృద్ధికి కృషి చేయడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చూస్తాం.

**మిర్చి యార్డును నంద్యాలలో ఎందుకు ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారు?**

**ఛైర్మన్ :** నంద్యాల ఏరియాలో మిర్చి పంట బాగా వస్తుంది. వచ్చిన పంటను రైతులు అమ్ముకోవడానికి గుంటూరు జిల్లాలోని వ్యవసాయ మార్కెట్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఫలితంగా రైతులకు రవాణా చార్జీలు ఎక్కువ అవుతూ ఉండడం, గిట్టుబాటు ధర పూర్తి స్థాయిలో ఉండకపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులోనే మిర్చి పంట విక్రయాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే

నంద్యాలలో మిర్చి యార్డు ఏర్పాటు చేస్తున్నాం.

**మిర్చి యార్డు ద్వారా రైతులకు గిట్టుబాటు ధరను కల్పిస్తారా?**

**ఛైర్మన్ :** తప్పకుండా రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పిస్తాం. స్థానికంగా మిర్చి పంటను అమ్ముకోవడం ద్వారా రవాణా ఛార్జీలు మిగలడంతో పాటు రైతన్న మంచి లాభాలు సాధించే అవకాశాలు ఉంటాయి.

**వ్యవసాయ మార్కెట్‌లో ట్రేడర్లు, కమిషన్ ఏజెంట్లు ముందుకొచ్చారా?**

**ఛైర్మన్ :** కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్లతో మాట్లాడాము. కొనుగోలు ప్రారంభించేందుకు ముందుకు రావాలని వారితో చర్చలు కూడా నిర్వహించాం.

**చెక్ పోస్టుల పరిస్థితి ఎలా ఉంది?**

**ఛైర్మన్ :** నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో రెండు చెక్ పోస్టులు నడుస్తున్నాయి. నూనెపల్లె చెక్ పోస్ట్ రోడ్డు వెడల్పులో పోయింది. అందుకు ప్రత్యామ్నాయంగా స్థలం కేటాయించాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిశాం. ఆయన సానుకూలంగా స్పందించారు. స్థలం కేటాయిస్తామన్నారు.

**చెక్ పోస్టులు నష్టాల్లో నడుస్తున్నాయా? లాభాల్లో ఉన్నాయా ?**

**ఛైర్మన్ :** రెండు చెక్‌పోస్టులు లాభాల్లోనే నడుస్తున్నాయి. ఎలాంటి నష్టాల్లో లేవు. వ్యవసాయ మార్కెట్ యార్డులో కార్యక్రమాలు జరగకపోయినా చెక్ పోస్టల నుండి మార్కెట్ యార్డ్‌కు ఆదాయం బాగానే వస్తుంది.

**మీరు కొత్త ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకోబోతున్నారు? పాలన ఎలా ఉండబోతుంది?**

**ఛైర్మన్ :** అందరి సహకారంతో నూతన పాలనలో రైతులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు ఇవ్వాల్సిన సేవలు అన్నిటిని అందిస్తాం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం. రైతు రంజక పాలన అందిస్తామనే నమ్మకం మాకుంది.

### బేతంచెర్ల యువకుడికి
## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్లకి చెందిన సుబ్రహ్మణ్యం రాజు కుమారుడు సుభాకర్ రాజు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు అందుకున్నాడు. ఇటీవల హైదరాబాదులో వరల్డ్ బుక్ ఆఫ్ స్విమ్మింగ్ పోటీలలో ఒక గంట 40 నిమిషాల పాటు ఏకధాటిగా స్విమ్మింగ్ చేసి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించాడు. వరల్డ్ బుక్ ఆఫ్ గ్రహీత సుధాకర్ రాజును వైసిపి సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం తరపున ఆదివారం ఘనంగా సన్మానించారు. అలాగే డోన్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ఎన్నికైన ఇందుమతిని ఆర్యవైశ్య సంఘం తరపున వాసవి క్లబ్ అధ్యక్షుడు సూర్య బళ్లాని ఆధ్వర్యంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

యువకుడిని సన్మానిస్తున్న దృశ్యం

## మహానందిలో ఎపి టూరిజం పోలీస్ కేంద్రం : డిఎస్‌పి

ప్రజాశక్తి - మహానంది

మహానంది పుణ్యక్షేత్రంలో ఏపి టూరిజం పోలీస్ పేరుతో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు నంద్యాల డిఎస్పి మహేశ్వరరెడ్డి తెలిపారు. మహానంది ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, నంద్యాల తాలూకా రూరల్ సిఐ జి. రవీంద్ర, మహానంది ఎస్సై సీసీ నాగార్జునరెడ్డితో కలిసి ఆదివారం ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ మహానందిలోని సమాచార కేంద్రం వద్ద ప్రత్యేక పోలీసు విభాగం ఏర్పాటు చేస్తామని, భక్తుల సౌకర్యం కోసం నిరంతరం పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో మహానంది ఆలయ ఏఈఓ ఎర్రమల మధు, మహానంది పోలీస్ సిబ్బంది శేషు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, ఎఎస్ఐలు సస్పెండ్ : ఎస్‌పి

### కుమ్మరి దస్తగిరి మృతిపై ఐజి విచారణ

**బనగానపల్లె మండలంలోని చిన్నరాజుపాలెం గ్రామానికి చెందిన కుమ్మరి దస్తగిరి ఆత్మహత్య, అతని తల్లి అత్మహత్యాయత్నం ఘటనకు సంబంధించి ఎస్ఐ శంకర్ నాయక్, ఏఎస్ఐ లక్ష్మణ్‌లను సస్పెండ్ చేస్తూ, మరో 9 మంది సిబ్బందిపై కేసు నమోదు చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి తెలిపారు. కుమ్మరి దస్తగిరి, అతని తల్లి కుమ్మరి గురమ్మ పోలీస్ స్టేషన్‌లో పురుగు మందు తాగడం, కుమ్మరి దస్తగిరి మృతి చెందడంపై రాయలసీమ ఐజి సెంథిల్ కుమార్, నంద్యాల జిల్లా ఎస్‌పి రఘువీర్ రెడ్డిలు ఆదివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లోవిచారణ చేపట్టారు.** (వార్త మెయిన్ పేజీలో..)

## రెండో రోజు రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో రాష్ట్ర స్థాయి అండర్-14 త్రోబాల్ పోటీలు ఆదివారం రెండవ రోజు కొనసాగాయి. బాలుర విభాగంలో మొదటి సెమి ఫైనల్లో కృష్ణా జట్టు మీద కర్నూలు జట్టు గెలుపొంది ఫైనల్‌కు చేరుకుంది. అలాగే రెండవ సెమీఫైనల్‌లో విశాఖపట్నం జట్టుపై చిత్తూరు జట్టు గెలుపొంది ఫైనల్‌కు చేరుకుంది. బాలికల విభాగంలలో మొదటి సెమీఫైనల్‌లో విశాఖపట్నంపై కర్నూలు జట్టు గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. అలాగే రెండవ సెమీఫైనల్‌లో చిత్తూరు జట్టు మీద అనంతపురం జట్టు గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. కార్యక్రమంలో భాగంగా శ్రీ గురు రాఘవేంద్ర ఎడ్యుకేషన్ ఇన్సిట్యూషన్ ఛైర్మన్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి, గర్ల్స్ విభాగంలో సెమి ఫైనల్ జట్లను పరిచయం చేసుకుని మాట్లాడారు. క్రీడాకారులు గెలుపోటులు సమానంగా తీసుకొని రాణించాలని, తమ జిల్లాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ఫైనల్‌కు చేరుకున్న జట్టు

## నేడు స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ సెంటినరీ హాలులో నేడు స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి నేడు ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని పేర్కొన్నారు.

జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

డోన్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా పబ్లిక్ టాయిలెట్స్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్

## పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభం

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్స్‌ను మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మునిసిపాలిటీ ద్వారా పట్టణంలో పాత బస్టాండ్‌లో పురుషులు, మహిళలకు టాయిలెట్స్ బ్లాక్‌ను నిర్మించినట్లు చెప్పారు. అలాగే కొండపేటలో త్వరలో పబ్లిక్ టాయిలెట్స్‌ని కూడా ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ హరికిషన్, కౌన్సిలర్లు టిఇ దినేష్ గౌడ్, చలం వెంకటేశ్వరమ్మ, మల్లికార్జున్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, ఆర్ట్ రమణ, నాగేంద్ర, దారా హరినాథ్ రెడ్డి, సుంకన్న, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి : ఆవాజ్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మున్సిపాలిటీలో అవినీతి అక్రమాలకు పాల్పడిన టౌన్ ప్లానింగ్ అధికారులు, కిందిస్థాయి ఉద్యోగులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అక్రమంగా కబ్జాలు చేసిన మున్సిపల్ స్థలాలను స్వాధీనం చేసుకోవాలన్నారు. వాటిల్లో కూడా అక్రమాలకు పాల్పడి అనుమతులు ఇచ్చారని, వీటన్నింటిపై నంద్యాల ప్రజలందరికీ తెలుసని తెలిపారు. ఇప్పటికైనా ఎసిబి అధికారులు అన్ని డిపార్ట్మెంట్ల వారి దగ్గర, వ్యాపార వర్గాల వారిపై దాడులు చేసి ప్రజలందరికీ నిజాయితీ పాలన అందించాలని, వీరందరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జిఓ 3 విడుదల పట్ల సిఐటియు హర్షం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టర్

పౌర సరఫరాల శాఖలో పని చేస్తున్న హమాలీలకు కూలి రేట్లు పెంచుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 3 విడుదల చేయడం పట్ల సిఐటియు నంద్యాల పట్టణ నాయకులు హర్షం ప్రకటించారు. ఆదివారం సిఐటియు సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ హమాలీలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ కార్యదర్శి గోపాల్, హమాలీ కార్మికులు దస్తగిరి, రమేష్, కిట్టయ్యలు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికుల కూలి వేతనాలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఈఎస్ఐ కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, దసరా బోనస్ చెల్లించాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ కార్మికులు అనేక ఆందోళనలు చేశారన్నారు. పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం కూలి రేట్లను పెంచుతూ జీవో నెంబర్ 3 విడుదల చేసిందన్నారు. దసరా బోనస్‌ను చెల్లించాలని, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న అరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులంతా ఐకమత్యంగా ఉండి అనేక రూపాల్లో పోరాటం చేయడమే ఈ ఫలితమన్నారు. హమాలీ కార్మికుల చేసిన పోరాటానికి సిఐటియు ముందుండి నడిపించిందని తెలిపారు.

హమాలీలతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

## వన్‌మెన్ కమిషన్ సభ్యులు శ్రీశైల మండలాన్ని సందర్శించాలి

ప్రజాశక్తి - శ్రీశైలం

వన్‌మెన్ కమిషన్ సభ్యులు శ్రీశైలం మండలాన్ని సందర్శించాల వాల్మీకి బోయ సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ నల్లబోతుల మల్లికార్జున కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం మండలంలోని సుండిపెంట, లింగాల గట్టు, శ్రీశైలం దేవస్థానంలో దాదాపుగా 500 బోయ వాల్మీకి కుటుంబాల ప్రజలు నివసిస్తున్నారని, ఇక్కడ వీరికి ఎలాంటి జీవనోపాధులు లేవన్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల మీదనే ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. కొంతమంది అడివిలో లభించు వనమూలికలతో చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ జీవిస్తున్నారని తెలిపారు. మరి కొంతమంది చేపల వేట కొనసాగిస్తున్నారని చెప్పారు. ఇంతవరకు ఏ పార్టీ నాయకుడు కూడా బోయ వాల్మీకి కుటుంబాలకు ఎలాంటి న్యాయం చేయడం లేదన్నారు. చివరికి బోయ కులస్తులైన మంత్రులు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పుడైనా శ్యామల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన్‌మెన్ కమిషన్ సభ్యులు శ్రీశైలం మండలాన్ని సందర్శించి బోయ వాల్మీకిల వినతులను స్వీకరించాలని కోరారు.

## ప్లాస్టిక్ స్థానంలో జ్యూట్ బ్యాగ్

- వ్యాపారులతో మున్సిపల్ కమిషనర్ సమావేశం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో జూట్ బ్యాగులను వాడి వాతావరణ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్ర రెడ్డి అన్నారు. ఆదివారం మునిసిపల్ టౌన్ హాల్‌లో రెడీమేడ్ షోరూం బట్టల వ్యాపారలుతో ప్లాస్టిక్ బ్యాగ్స్ బ్యాన్‌ను స్వచందంగా చేసి జ్యూట్ బాగ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని చెప్పారు. అందుకు వ్యాపారుల సహకారం చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు, శానిటరీ ఇన్స్పెక్టర్, వివిధ వ్యాపార సంస్థల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోటపాడులో ఘన సన్మానం అందుకున్న నాగెళ్ళ గురు ప్రసాద్ శేష్టి

## ఉత్సవమూర్తులకు విశేష పూజలు

ప్రజాశక్తి - శిరివెళ్ల

చెన్నకేశవస్వామి, వీరభద్ర స్వాముల వారి ధ్వజస్తంభ ప్రతిష్టా మహెూత్సవాల సందర్భంగా ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం సందర్భంగా ఆర్య వైశ్య సంఘం శిరివెళ్ల మండల ప్రెసిడెంట్ నాగేళ్ళ గురుప్రసాద్ శేష్టి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. మొదట ఆలయ మర్యాదలతో గురు ప్రసాద్ శేష్టికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రధాన అర్చకులు, గ్రామ సర్పంచ్, ఆలయ పాలక మండలి అధ్యక్షులు, గ్రామ పెద్ద వంకదార పెద్ద సుబ్బ సత్యనారాయణ, ఇతర ప్రముఖులు నాగెల్ల గురుప్రసాద్ శేష్టికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, అందజేసి, వేద పండితుల ఆశీర్వచనం మధ్య సన్మానించారు.

## దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - శిరివెళ్ల

మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గ్రామ సర్పంచ్ అయ్యలూరి సుభాన్ అలీ, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం యర్రగుంట్ల గ్రామంలో జరుగుతున్న ఫాగింగ్, శానిటేషన్, పారిశుధ్య కార్యక్రమాలను సర్పంచి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నివాస పరిసరాలతో పాటు కూడళ్లలోని స్థలాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ వెంకటేశ్వర్లు, అయ్యలూరి సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యారేజ్ కం బ్రిడ్జి ఆందోళనకు సంపూర్ణ మద్దతు : సిపిఐ

**- 9న ప్రాజెక్టుల సందర్శనకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాక**

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

కొత్తపల్లి మండలంలోని సిద్దేశ్వరం వద్ద కృష్ణా నదిపై కేంద్ర ప్రభుత్వం నిర్మించబోయే ఐకానిక్ బ్రిడ్జికి బదులు బ్యారేజీ కం బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేస్తున్న ఆందోళనకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, జిల్లాలో ప్రాజెక్టుల సందర్శనకు ఫిబ్రవరి 9వ తేదీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రానున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నందికొట్కూరు, ఆత్మకూరు తాలూకా ప్రజలు ఎన్నో త్యాగాల ఫలితంగా శ్రీశైలం ప్రాజెక్టు ఏర్పడిందని, కృష్ణా జలాలను రాయలసీమ మళ్లించాలని సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమాలు, ఆందోళన ఫలితంగా తెలుగు గంగా లాంటి అనేక ప్రాజెక్టు నిర్మాణాలకు నోచుకున్నాయని చెప్పారు. కానీ రాయలసీమ నుండి ముఖ్యమంత్రులు అవుతున్నా సీమకు తీరని అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. నందికొట్కూరు తాలూకాలోని సిద్దేశ్వరం వద్ద కృష్ణానది జలాలు పుష్కలంగా ఉన్నా ఆ ప్రాంత ప్రజలకు తాగునీటి సౌకర్యం లేకపోవడం, శ్రీశైలం ప్రాజెక్టు కోసం పొలాలు త్యాగం చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పిన నేటి వరకు ఇవ్వకుండా, పరిహారం ఇవ్వకుండా ద్రోహం చేస్తున్నారని అన్నారు. కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని శ్రీ బాగ్ ఒడంబడికలో ఉన్నా అమలు చేయడంలో నేటి ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా విశాఖపట్నంకు తరిలించాలని చూస్తుందని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తో పాటు ప్రతినిధి బృందం ఫిబ్రవరి 9వ తేదీ నంద్యాల జిల్లాలో ప్రాజెక్టులు పరిశీలించిన తర్వాత నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసి ఈ ప్రాంత సమస్యలపై పోరాటం నిర్వహించి, రైతులకు, ప్రజలకు సిపిఐ అండగా ఉంటుందని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.రాధాకృష్ణ, ఎపి రైతు సంఘం జిల్లా కోకన్వీనర్. జి.సోమన్న, ఎపి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎపిపి ప్రభాకర్ రెడ్డికి సన్మానం

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉత్తమ పని తీరును కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ మనజిర్ జిలానీ సమూన్ నుంచి ప్రశంసా, అవార్డును అందుకున్న ఏపిపి ప్రభాకర రెడ్డిని ఆదివారం సందర్భంగా ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్, కార్యదర్శి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ వృత్తిపై నిబద్దత, రాజీ లేని తత్వమే ఆయనకు ఈ అవార్డు లభించిందని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు శంకర్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త టిఎంసి.వేణు గోపాల్, డాక్టర్ రామ గోపాల్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, గోపాల్ రావు, పాపిరెడ్డి, బైసాని రవి, డాక్టర్ మంజునాథ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 3న విగ్రహ ప్రతిష్ట

**ప్రజాశక్తి - జూపాడుబంగ్లా**

మండలంలోని తూడిచెర్ల గ్రామంలో ఫిబ్రవరి 3న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శంకర మల్లేశ్వరస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 1వ తేదీ ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనంతో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ప్రారంభమవుతుందని చెప్పారు. 3న ప్రభాత పూజ, విగ్రహాలకు, యంత్రములకు అభిషేకం, కర్పూర హారతి కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు.

## ముస్లిములంతా ఐక్యంగా మెలగాలి

**ప్రజాశక్తి - బేతంచెర్ల**

ముస్లిం మైనార్టీ కుటుంబాలన్నీ ఐకమత్యంతో మెలగాలని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ నాయకులు మహబూబ్ వలి సద్దాం అలీ ముస్లింలను కోరారు. ఆదివారం బేతంచర్లలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న షాదీఖానాలో ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం దస్తగిరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ముస్లింల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ నిరంకుశంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. అనంతరం ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా మహబూబ్ వలి, సెక్రెటరీగా సద్దాం అలీ బేగ్, ట్రెజరీగా దస్తగిరిలను ఎన్నుకుఉన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మహబూబ్ బాషా, మండల కాజీనూర్ అహ్మద్, ముస్లిం నాయకులు కాజా హుస్సేన్, ముర్తుజావలి, నూరుల్లా, ఖాద్రి మహమ్మద్, భాష, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం : టిడిపి

**ప్రజాశక్తి - బండి ఆత్మకూర్**

ప్రజా సమస్యల పరిష్కారంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని టిడిపి తెలుగు యువత శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షులు బి మల్లేశ్వర్ రెడ్డి, నాయకులు సాయిబాబా రెడ్డి, బోయ శేఖర్ చంద్రశేఖర్ రెడ్డిలు ఆరోపించారు. ఆదివారం మండలంలోని పడమటూరు గ్రామంలో నిర్వహించిన ఇదేమి కర్మ కార్యక్రమంలో వారు ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను వివరించారు. ఎస్సీ, బీసీ కాలనీలో చాలామంది విద్యుత్తు లైన్ లేదని, తాగునీటి కొళాయిలు, డ్రెయినేజ్ సౌకర్యం లేదని నాయకుల దృష్టికి తెచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ పరమటూరు గ్రామంలో చాలామంది ఇప్పటికి పక్క గృహాలు లేక గుడిసెల్లోనే జీవిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి పెద్దినేని పెద్దన్న, నాయకులు డిష్ రామలింగం, మల్లికార్జున్ రెడ్డి, గోవిందరెడ్డి, మహేష్ రెడ్డి, పరమటూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫొటో : పరమటూరులో ఇదేం కర్మ కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న దృశ్యం

## రోడ్డు మరమ్మతులు చేయండి సారూ..

**ప్రజాశక్తి - సంజామల**

మండలంలోని అక్కంపల్లి గ్రామం నుంచి నొస్సం గ్రామం వరకు ఒక కిలోమీటర్ దూరం రోడ్డు గుంతలు పడి ప్రయాణానికి చాలా ఇబ్బందిగా ఉందని, కావున మరమ్మతులు చేయాలని వాహనదారులు, అక్కంపల్లి, నొస్సం గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు. ప్రయాణం చాలా ఆలస్యం అవుతుందని, గుంతలకు మరమ్మతులు చేయాలని, అప్పుడే ప్రయాణం సులభతరం అవుతుందని వాహనదారులు, ప్రజలు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులకు తెలిపినా చేస్తామంటున్నారు కానీ ఇంతవరకు చేయడం లేదని, హైవే కాబట్టి వాహనాలు ఎక్కువగా వెళుతుంటాయని, ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

అక్కంపల్ల-నొస్సం గ్రామాల మధ్య రోడ్డు

# నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**- ఎమ్మెల్సీ అభ్యర్థి పిఎన్ బాబు**

**ప్రజాశక్తి - సిరివెళ్ల**

పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల సమస్యల సాధనకు కృషి చేస్తానని పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పిఎన్ బాబు తెలిపారు. ఆదివారం శిరివెళ్లలోని మైనార్టీ పేటలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తానని తెలిపారు. నిరుద్యోగ భృతి సాధనకు శక్తివంచన లేకుండా అమలు చేసేందుకు ప్రయత్నిస్తానని చెపాపరు. అనంతరం సిరివెళ్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో 1978వ సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసిన వారితో, ప్రముఖులు, విశ్రాంత ఉద్యోగులు, నిరుద్యోగులతో ఆయన సమావేశం అయ్యారు. కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్, హబ్బిబ్ బాషా, అబ్దుల్ సలీం, రబ్బానీ, రామ చంద్రుడు, జనార్ధన్, సత్యం, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి

## పెద్దటేకూరులో గడ్డివాము దగ్ధం

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

కల్లూరు మండలం పెద్దటేకూరు గ్రామంలో ప్రమాదవశాత్తు ఒక గడ్డివాము ఆదివారం దగ్ధం అయింది. సమాచారం తెలుసుకున్న కర్నూలు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వెంటనే పెద్దటేకూరుకు వెళ్లి మంటలను ఆర్పి వేశారు. బాధిత రైతు కె.నారాయణ మాట్లాడుతూ పశువుల కోసం ఏడాదికి సరిపడే పశు గ్రాసాన్ని తీసుకొచ్చి పెట్టుకున్నానని తెలిపారు. గడ్డివాము అగ్ని ప్రమాదంలో కాలిపోవడంతో సుమారు రూ.30000 నష్టం వాటిల్లిందని వాపోయాడు. ప్రభుత్వం ఆదుకుని పశుగ్రాసాన్ని అందించాలని కోరారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

కల్లూరులో నివాసం ఉంటున్న వృద్ధులు, వితంతువులకు చలి తీవ్రత ఎక్కువగా వున్న సందర్భంగా గౌరీ శంకర్ లెమన్ షాప్ ఓనర్ నగేష్ సహకారంతో ఎస్‌కె బాషా ఆధ్వర్యంలో శ్రీఆదిత్య విద్యా నిలయం ఆవరణంలో దుప్పట్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధులుగా ప్రముఖ హోమియోపతి వైద్య నిపుణులు డాక్టర్ భాస్కర్ రెడ్డి, శ్రీఈశ్వర వీరభద్ర , భీమేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ జె.వీరేంద్ర కుమార్ (చిన్న), సీనియర్ ఫోటో గ్రాఫర్ మల్లికార్జున, శివ, మురళి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఎస్ జిఎఫ్ ఫెన్సింగ్ పోటీలు

**ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్**

66వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్అండర్ 14 అండర్ 17 బాలబాలికల ఫెన్సింగ్ పోటీలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీల బహుమతి ప్రదానోత్సవానికి జిల్లా విద్యాశాఖ ఎడి సామ్యూల్ పాల్ పాల్గొని విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయుల సమిష్టి కృషిని అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల బాలబాలికలకు ప్రతి విద్యార్థి ప్రశంసా పత్రాలతో వారి ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. భవిష్యత్తులో జిల్లాలోమరిన్ని రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ సహాయ సహకారాలు అందిస్తుందని గుర్తు చేశారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలైన ఫినిషింగ్ క్రీడాకారులకు పథకాలు ఛాంపియన్‌షిప్‌లు , ప్రతిభ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్కూల్ గేమ్స్ పోటీల పరిశీలకులు నిత్య ప్రభాకర్, జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జోసెఫ్ లక్ష్మయ్య జిల్లా పిఇటిల సంఘం కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, నంద్యాల జిల్లా పిఇటిల సంఘం కార్యదర్శి బి రవికుమార్, వివిధ జిల్లాలకు చెందిన శిక్షకులు మేనేజర్లు జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ ఛాంపియన్లువీరే**

66వరాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ పోటీలలో కర్నూలు అత్యధిక పథకాలు సాధించి ఛాంపియన్షిప్ సాధించగా పశ్చిమగోదావరి జిల్లా ద్వితీయ స్థానం, నెల్లూరు జిల్లా తృతీయ స్థానంలో నిలిచి ఛాంపియన్‌షిఫ్‌లను కైవసం చేసుకున్నాయని జిల్లాస్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జోసఫ్ లక్ష్మయ్య తెలిపారు.

# డాక్టర్ అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డిని గెలిపించండి

**- ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయ రాజు**

**ప్రజాశక్తి - ఆత్మకూర్**

ఆర్‌యూపిపి, వ్యాయాయ ఉపాధ్యాయ తదితర 11 సంఘాలు బలపరిచి మద్దతు ఇస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒక రూపాయి డాక్టర్ చామల అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయ రాజు కోరారు. ఆదివారం ఆత్మకూరులోని ఎపిటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బి.మాధవ స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిస్వార్థ సేవకుడు, ఉపాధ్యాయ సమస్యల పట్ల, విద్యా వ్యవస్థ పట్ల అవగాహన ఉండి పోరాటపటిమ గల వ్యక్తి అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ, అధ్యాపక వర్గం ఓటును వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్. ఇస్మాయిల్, నంద్యాల జిల్లా అధ్యక్షులు బి. మాధవ స్వామి, నాయకులు ఏ.కమలాకర్ రావు, మరియానందం, సాంబశివుడు, శంకర్, సబ్ కమిటీ సభ్యులు, ఆత్మకూరు డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న హృదయ రాజు

## డాక్టర్ రమాదేవిని అరెస్ట్ చేయాలి : సిపిఐ

**ప్రజాశక్తి - బేతంచర్ల**

గర్భిణి మృతికి కారణమైన బేతంచెర్లలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న బ్రహ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రమాదేవిని తక్షణమే అరెస్ట్ చేసి, మృతురాలి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి వై భార్గవ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సహ కార్యదర్శి తాలూకా తిరుమలేష్, దస్తగిరి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అక్రమ సంపాదనకై వైద్య నిబంధనలకు వ్యతిరేకంగా బేతంచెర్ల మండలానికి చెందిన నిండు గర్భిణికి డాక్టర్ రమాదేవి చేసిన (అబార్షన్) వైద్యం వికటించి మృతి చెందిందని అన్నారు. అయితే బ్రహ్మారెడ్డి హాస్పిటల్ నందు జరిగిన ఈ తతంగానికి న్యాయం చేయాలని మృతురాలు కుటుంబ సభ్యులు అడగగా స్థానిక వైసిపి రాజకీయ నాయకులు డాక్టర్ రమాదేవికి అండగా నిలబడి బాధిత కుటుంబాన్ని మొండి చేయి చూపారన్నారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన ప్రజాప్రతినిధులు తమ స్వలాభం కోసం ఇలా హంతకులకు అండగా నిలబడటం చూస్తుంటే ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక అంధకారంలో ఉన్నామా అని ఆవేదన వ్యవహరించారు. మృతురాలికి నలుగురు పిల్లలు ఉన్నారు కనుక తక్షణమే పిల్లలకు న్యాయమైన ఉచిత విద్యను అందించి, బాధిత కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియాను ఇప్పించాలన్నారు. డాక్టర్ రమాదేవి.ఇ తక్షణం అరెస్ట్ చేసి, డాక్టర్ బ్రహ్మారెడ్డి ప్రజా వైద్యశాలను సీజ్ చేయాలని వారన్నారు లేని పక్షంలో దశలవారీగా సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఉదయ్ కుమార్, హెచ్ మారుతి, అబ్దుల్ కలాం, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుమ్మరులకు ఆర్థికసాయం

**ప్రజాశక్తి - బనగానపల్లె**

అందజేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గర రోడ్డుపై కుండలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న కాకానూరు వెంకటేశ్వర్ల కుమారుడు నరేంద్ర, లక్ష్మిప్రసన్నలకు కుమ్మరి శాలివాహన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కుమ్మరి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం రూ. 5 వేలు ఆర్థికసాయం అందజేశారు. తాడిపత్రి, ఆళ్ళగడ్డ, జమ్మలమడుగు ప్రాంతాల నుండి నరేంద్ర ఆటోలో దాదాపు 18 వేల రూపాయల విలువచేసే కుండలు వేసుకొని బనగానపల్లెకు వస్తుండగా అవుకు మండలం రామాపురం దగ్గర ఆటో గుంతలో పడి పల్టీ కొట్టడడంతో కుండలు మొత్తం పగిలిపోయాయి. నష్ట పోయిన నరేంద్ర దంపతులకు కుమ్మరశాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసహాయం అందించారు. కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సంఘం నాయకులు బాబాయ్య, శివరామ్, నాగరాజు, రవి,అన్నవరం సూరి పాల్గొన్నారు.

పేద కుమ్మరులకు ఆర్థిక సహాయం చేస్తున్న సంఘం నాయకులు

## చదువుకున్న పాఠశాల ఋణం తీర్చుకోవాలి

**ప్రజాశక్తి - పాణ్యం**

చదువుకున్న పాటశాల ఋణం తీర్చుకోవాలని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఆదివారం పాణ్యంలోని ఉన్నత పాఠశాలలో 1997-98 పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు 80 మంది కలుసుకుని అప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం పాణ్యం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ పివి రామన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాటి గురువులు రామరాజు, అంకన్న, నందప్ప, పద్మనాభ రావు తదితరులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు కళాశాలకు ప్రయోగశాలకు అవసరమైన సామగ్రి కోసం రూ. 25 వేలు విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో కందుకూరి సురేష్, ఆషిఫ్, మల్లికార్జున పేర్కొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**- 35వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం**

**- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**

**ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్**

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 35వ వార్డు 91వ సచివాలయం ఫరూక్ నగర్‌లో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలనీలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డ్ కార్పొరేటర్ సాపురి మాధురి, సాపురు వీరయ్య, కార్పొరేటర్ స్టాండింగ్ కమిటి మెంబర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు నాగ లక్ష్మీరెడ్డి, నారాయణ రెడ్డి, నాయకులు వైజా బాలచంద్రా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి, వైసిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సి సెల్ శివ సందేపోగు, మంచాల సుధాకర్ రెడ్డి, బాబన్న, గోపీనాథ్,శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, ఇస్మాయిల్, శేక్షవలి, మల్లికార్జున, బసవరాజు, కేశవ్, శివారెడ్డి, వలి, జానకమ్మ, వీరేశ్, ఆనంద్, ఆంజనేయులు, ఎఇ నాగరాజు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ వెంకట రాముడు, సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే

**మహారాజశ్రీ నందికొట్కూరు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు**
**నంద్యాల జిల్లా**
**O.S 66/2022**

గడ్డాలె క్రిష్ణారావు. ...వాది
-Vs-
గడ్డాలె ప్రసాదరావు. ...ప్రతివాది

**ప్రతివాదికి దావా సమను**

గడ్డాలె ప్రసాదరావు
తండ్రి గడ్డాలె నాగేంద్రరావు,
హిందూ, వయస్సు 45 సం॥,
వ్యాపారము R/o సాయిబాబపేట,
నవనందిస్కూల్ దగ్గర, నందికొట్కూరు,
నంద్యాల జిల్లా.

పై కోర్టు నందు వాది తనకు రావలసిన బాకీ మొత్తం రూ 19,87,864/- రాబట్టు కొనటుకు మీపై సివిలు దావా దాఖలు చేసి యున్నాడు. సదరు దావాలో మీకు కోర్టు ద్వారా సమను ముట్టనందువల్ల పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఉత్తర్వు జేసియున్నారు. కావున సదరు దావాపై మీకు ఎటువంటి ఆక్షేపణలు వున్న ఎడల తేది:13-02-2023 ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేని యెడలి మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడును.

**(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)**

**వాయిదా తేది : 13-02-2023**
at 10.30 am

**టి.రఘునాథరెడ్డి,**
**ఆర్.నిరంజన్ రెడ్డి,**
వాదిపరం అడ్వొకేట్స్,
నందికొట్కూరు,
నంద్యాల జిల్లా.